
# పసుపు కొమ్మ

దాట్ల నారాయణ మూర్తి రాజు



**విజయనగరం.**

**అమ్మవారి జాతర. కోటచుట్టూ వీథులనిండా వేలాదిమంది జనం. సిరిమాను ఉత్సవం జరుగుతోంది. గుడి ప్రాంగణంలోంచి అమ్మవారి రథం వీథుల్లోకి వస్తున్నప్పుడు భక్తులు కేరింతలు కొడుతున్నారు. రథమ్మీదకు అరటిపళ్లను, పూలను విసురుతూ మొక్కుకుంటున్నారు. నీరెండలో తెల్లగా మెరిసిపోతున్న కోటకు ఎదురుగా బొంకుల దిబ్బ. ఆ బొంకుల దిబ్బ చెట్లకింద, గట్లమీద కిక్కిరిసిపోయి, ఆడా, మగా, పిల్లలు నించుని రథంవేపు చూస్తున్నారు.**

ఆమెముందు నుంచున్నాడు ఆ మగ వ్యక్తి.

ఆ వ్యక్తి ఆమెకు బాగా దగ్గరిగా ఉన్నాడు. అతని భుజాలు, ఆమె భుజాలకు చిన్నగా తగులుతున్నాయి. జనం తోపుడుకి అప్పుడప్పుడూ ఆమె మీదకు వంగిపోతున్నాడతను. అలా అతను వంగుతున్నప్పుడు అతని మోచేయి ఆమె గుండెలకు తగులుతోంది. ఆమెకు చాలా అసహనంగానూ, కోపంగానూ ఉంది.

"ఏవండీ ... ఏవిటిలా .... ఆడవాళ్లమీద పడిపోతున్నారు? బుద్ధి లేదూ? ఎంత జాతర అయితే మాత్రం వెనకా, ముందూ చూసుకోవద్దూ!" గట్టిగానే విసుక్కుంది ఆమె.

చివుక్కున తలతిప్పి చూశాడతను.

అదే సమయంలో ఆమె అతని ముఖంవేపు చూసింది.

ఇద్దరూ ఒకరి ముఖాల్ని ఒకరు గుర్తుపట్టడానికి కొన్ని నిమిషాలు పట్టింది. ఆ ముఖాన్ని పోల్చుకోగానే ఆమె ఆశ్చర్యపోయింది. ఒక్కసారిగా ఆమె మనసులోకి ఉప్పెనలా వచ్చిన సంతోషం కళ్లల్లో కాంతిలాగా మారిపోయింది.

అతని పరిస్థితి కూడా అలాగే అయింది.

"మీరు ... నువ్వు ..." ఏదో అనబోయాడతను.

"మీరని అనక్కర్లేదులే! నువ్వని అంటే చాలు!" అందామె పైట చెంగుని భుజాలనిండా కప్పుకుంటూ. అలా అనడంలో ఎంతో చనువుంది.

"ఇంటికెళ్దాం, పద!" జనం మధ్యలోంచి ముందుకు దారితీస్తూ అందామె. పనసతొన రంగులో మిలమిల మెరిసిపోతున్న ఆమె ముఖం వేపు చూస్తూ ముందుకడుగేశాడతను.

అమ్మవారి జాతర జరుగుతూనే ఉంది.

• • •

డాబా పిట్టగోడ పక్కన ప్లాస్టిక్ చాప పరిచిందావిడ. ఆ గోడ వెనక కొబ్బరి రెమ్మల్లోంచి చంద్రుడు అస్పష్టంగా కనిపిస్తున్నాడు. ఇంకోపక్కన దట్టంగా పెరిగి, కిందకు వేలాడుతున్న సన్నజాజి పొదలమీంచి వస్తున్న మధురమైన సువాసన.

అతను చాపమీద కూర్చుని, సిగరెట్ తీసి వెలిగించాడు. ఆమె, అతనికి కొంచెం దూరంలో గోడకి ఆనుకుని కూర్చుంది.

"సిగరెట్ ఇంకా కాలుస్తున్నావా?" అడిగిందామె.

"అవును ... మొదటిసారి నీ దగ్గరే కాల్చడం ప్రారంభించాను. సిగరెట్ వెలిగించే ప్రతిసారీ నువ్వే గుర్తుకొస్తావు. నిన్ను గుర్తుకు తెచ్చుకోడానికి సిగరెట్ వెలిగిస్తాను!" అని అన్నాడతను.

"అంటే ... నువ్వు ... ఇంకా నన్ను మరిచిపోలేదన్నమాట!" ఆ మాట అంటున్నప్పుడు ఆమె బుగ్గలు ఎర్రబడ్డాయి. ముక్కుకున్న ఎర్రపొడి ముక్కుపుడక లేత వెన్నెల వెలుగులో దీపకళికలా మెరుస్తోంది.

"నిన్ను మర్చిపోవడమా ... అడ్రస్ తెలియకపోయినా నీ కోసమే ఈ ఊరు వచ్చాను. వీథిలన్నీ తిరిగితే ఎక్కడో ఓ చోట కనిపిస్తావన్న ఆశతో ...!" నుదుటిమీద పడుతున్న జుత్తుని వెనక్కి తోసుకుంటూ.

"ఉండు, ఇప్పుడే వస్తాను!" అంటూ డాబా దిగి కిందకు వెళ్లిందామె. ఆమె నడుస్తున్నప్పుడు




సుతారంగా చప్పుడవుతున్న కాలిపట్టీల శబ్దాన్ని వింటున్నాడతను.

ఢిల్లీనుంచి అదే పనిగా ఆమెకోసమే వచ్చాడతను. ఇన్నేళ్లుగా తన మనసులోని కోరిక మనసులోనే ఉంది. ఎప్పుడూ చెప్పలేదు. కాదు, ఎందుకో చెప్పలేకపోయేవాడు. ఇవాళ చెప్పెయ్యాలి ... తన కోరికను ఎలాగైనా తీర్చుకోవాలి.

మూడు నిమిషాల తర్వాత, ఒక చేతిలో ప్లేటు, రెండో చేతిలో నీళ్ల గ్లాసుతో వచ్చిందామె.

"ఇవాళ అమ్మవారి పండుగ కదా!

## గాయకులకు దీర్ఘాయుష్షు

తీయని స్వరంనుండి జాలువారే పాట శ్రోతల మదిమందిరాల్లో పది కాలాలపాటు నిలిచి ఉండడమే కాదు....ఆ గాయనీగాయకుల ఆయుష్షునికూడా పెంచుతుందని ఓ అధ్యయనం వెల్లడించింది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఏజింగ్ 28-65 సంవత్సరాల నడుమగల 20మంది గాయకుల గుండె, ఊపిరితిత్తుల పనితీరును పరీక్షించి ఈ విషయాన్ని నిర్ధారించింది. మిగిలినవారితో పోలిస్తే గాయకుల బాహు గోడల్లోని కండరాలు బలిష్ఠంగా తయారవడంతోపాటు హార్ట్ పంపింగ్ సామర్థ్యం మెరుగుపడుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. స్విమ్మింగ్, యోగాలద్వారా లభించేటంతటి ప్రయోజనం పాటలు పాడడంద్వారా సమకూరుతుందట.

ఈ లెక్కన సుస్వరాల బాలు పాట సంగీతప్రియుల్ని మరింతకాలం ఆనందడోలికల్లో ఓలలాడించనుందన్నమాట.

ఎస్. శ్రీధర్

అనుకోకుండా నీ కిష్టమైన ఉల్లిగారెలు, తీపి పూర్ణం బూరెలు చేశాను. తిను!" ప్లేటుని అతనిముందు పెడుతూ అందామె.

"నేనిలా వస్తానని ఎప్పుడైనా అనుకున్నావా?" గారెను తీసుకుని కొరుకుతూ అన్నాడతను.

"ఎలా అనుకుంటాను?" అందామె.

"పోనీ, నేనెప్పుడైనా గుర్తుకొచ్చానా?" ఆశగా అడిగాడతను.

"ఎందుకు గుర్తుకురావు? నేనెలా నిన్ను మర్చిపోతాను?"

"దగ్గరగా వచ్చి కూర్చోవచ్చు కదా!" మెల్లగా అన్నాడతను.

మనసులోనే మెల్లగా నవ్వుకుని, ముందుకు జరిగి, మోకాళ్లమీద తలాన్చుకుని అతనివేపే చూస్తోందామె.

"నువ్వంటే నాకెంత ఇష్టమో ... అప్పట్లో నీకు చెప్పలేకపోయాను. ఇప్పుడు చెప్తున్నాను ధైర్యంగా! అది చెప్పడానికే వచ్చాను!" గొంతు సవరించుకుని అన్నాడతను.

"ఇన్నాళ్లకి నీకు ధైర్యమొచ్చిందా? వచ్చిందే అనుకో ఇప్పుడేం చేస్తావు?" పెద్దగా నవ్వుతూ అందామె.

"ఏం? నేనేం చెయ్యలేననుకున్నావా? మగాణ్ని కాదనుకున్నావా? చాలా చేస్తాను ... నువ్వు అభ్యంతరం పెట్టకుండా, అల్లరి చెయ్యకుండా ఉంటే!" అంటూ అతను కొంచెం ముందుకు వంగి ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

అతని చేయి వణకడం ఆమె గమనించింది.

పెరట్లోని పున్నాగ చెట్లమీంచి వస్తున్న గాలి, వాళ్లిద్దర్నీ మృదువుగా స్పర్శించి, సన్నజాజి పూలవేపు వెళ్లిపోయింది.

ఆమె అతని చేతిని విదిలించుకుని కొంచెం దూరం జరిగి, "అల్లరి నువ్వు చేస్తున్నావా నేను చేస్తున్నానా? ఏంటిదీ ... నువ్వింత రౌడీవని అనుకోలేదు!" ఒరకంట అతనివేపు చూస్తూ అందామె.

"ప్లీజ్ ... కాదనకు! నేను కోరిన కోరికను కాదనవని నాకు తెలుసులే! ఆడాళ్లకు బెట్టు ఎక్కువ కదా!" అంటూ ముందుకు జరిగి, ఆమె కాళ్ల దగ్గర కూర్చున్నాడతను.

"నేను సత్యభామను కాదు ... నువ్వు నా కాళ్ల దగ్గర కూర్చోడానికి!" మునికాళ్లను వెనక్కి జరుపుకుంటూ అందామె.

"సత్యభామవు కాకపోతే, రుక్మిణివి! నేను మాత్రం కృష్ణుడ్నే కదా! ఈ రుక్మిణిని ప్రేమించిన మామూలు కృష్ణుడ్ని ...!" అన్నాడతను.

"మాటకారివి!" అందామె.

"నువ్వంటే నాకిష్టం!"

"ఎన్నిసార్లు చెప్తావామాట?"

"నువ్వు నా కోర్కెను తీర్చేదాకా!" బిగ్గరగా అన్నాడతను.

"ఏమిటా కోరిక ... అయినా కోరికలకు వేళపాళా ఉండవా?" లేచి నిలబడి నలువేపులా చూస్తూ అందామె.

"కోరికలకు వేళా, పాళా ఉంటాయి ..... ఎందుకుండవు .. పైన వెన్నెల ... పక్కన సన్నజాజిపూల పరిమళం ... చల్లటి గాలి ... డాబామీద మనిద్దరం ... ఈ చాప ... నువ్వు కిందకెళ్లి మెత్తని తలగడ, కొత్త దుప్పటీ తీసుకురా! అవి లేకపోయినా, పర్వాలేదనుకో ... ఎడ్జస్టయిపోతాను!" ఉద్వేగంగా అన్నాడతను.

"చూడబ్బాయ్! కొంటె కోరికల్ని అదుపులో పెట్టుకుంటే బాగుపడతావ్!" మూతిని మూడు వంకర్లు తిప్పుతూ అందామె.

"చూడమ్మాయ్! ఈ పోజులో నువ్వు బాగున్నావ్! ముద్దొస్తున్నావ్! ఒక ముద్దు పెట్టేసుకుంటాను!" ఆమె భుజాలమీద చెయ్యి వేసి, పెదవులవేపు చూశాడతను.

మధ్యాహ్నం వేసుకున్న తాంబూలం పెదాలు. యాలకుల వాసన ఇంకా పోలేదు. అతని చేతి వేళ్లకి, ఆమె భుజాలమీద చిరుచెమట అంటుకుంది.

"ఎవరూ లేరు కదా ... ఎందుకూ భయం? నేను పరాయివాడిని కాదు కదా! చెప్పేసెయ్! నేనంటే ఇష్టం లేదని చెప్పేస్తే, ఎక్కడినుంచి వచ్చానో అక్కడికి ఇప్పుడే వెళ్లిపోతాను. నిన్ను పూర్తిగా మర్చిపోతాను!" బెదిరించాడతను.

"బాగానే ఉంది. ఆడాళ్లు అన్నీ చెప్పరు! వాళ్లని అర్థం చేసుకుని మగాళ్లు ప్రవర్తించాలి. అలా నువ్వెప్పుడైనా ప్రవర్తించావా? తప్పు నీదా, నాదా?" గట్టిగా అడిగిందతన్ని.

"తప్పు నాదే! ఒప్పుకుంటున్నాను. అందుకే వచ్చాను కదా! ఇప్పుడు నిన్ను అర్థం చేసుకున్నాను కనుక, నీకిష్టమైన పద్ధతిలో ప్రవర్తిస్తానంటున్నాను కదా! ఒప్పుకోవా ....? ఒప్పుకోకపోతే, బలవంతం చేస్తాను! ఆలోచించు!" కాస్త విసురుగా లేచి నిలబడ్డాడతను. గ్లాసులోని నీళ్లను గడగడా తాగుతూ.

అతని కోపానికి ఆమె కొంచెం మెత్తబడింది. అతనివేపే కళ్లార్పకుండా చూస్తోంది. డాబామీద పచార్లు చేస్తూ, కొన్ని క్షణాలు గడిచాక ఆమె దగ్గరగా వచ్చి -

"పద, బెడ్‌రూమ్‌లోకెళ్దాం!" అన్నాడతను. అతని కళ్లవేపే సూటిగా చూస్తోందామె.

సరిగ్గా అదే సమయంలో -

డాబా మెట్లమీద అడుగులు చప్పుడుకి చటుక్కున తల తిప్పి చూసిందామె.

"ఆయనొచ్చారు ...!" అందామె.

అతను మెట్లమీద క్రీనీడలో నుంచున్న వ్యక్తి వేపు చూశాడు..

"అప్పుడప్పుడూ చెప్తూండేదాన్నిగా ... చిన్నప్పటి ఫ్రెండ్ కృష్ణకుమార్ అని ... ఈయనే!" అతన్ని భర్తకు పరిచయం చేసిందామె.

● ● ●

ఆమె పేరు రుక్మిణమ్మ. ఇప్పుడు ఆమె వయసు అరవై ఎనిమిది. ఆమెను ఒకప్పుడు

ప్రేమించిన కృష్ణకుమార్ వయస్సు డెబ్బైనాలుగు. రుక్మిణమ్మ భర్త విష్ణువర్ధనరావు వయసు డెబ్బై రెండు.

● ● ●

అరగంటసేపు మామూలు ముచ్చట్లు, మధ్యమధ్యన చిన్నప్పటి కబుర్లతో గడిచిపోయింది.

రాత్రి తొమ్మిదిన్నర దాటింది.

డైనింగ్ టేబుల్‌కి అటూ, ఇటూ కూర్చున్నారు కృష్ణకుమార్, విష్ణువర్ధనరావు. రుక్మిణమ్మ వడ్డిస్తోంది.

"కలవక కలవక కలిశాడు కదా! పాత కబుర్లు చెప్తాడు కదా అని నేననుకుంటే, ప్రేమ ముచ్చట్లు చెప్తున్నాడు చూడండీ, ఈ మగమనిషి" భర్త విష్ణువర్ధనరావుకి ఫిర్యాదు చేస్తున్నట్లుగా అంది రుక్మిణమ్మ.

విష్ణువర్ధనరావు చాలా సరదా మనిషి. ఎప్పుడూ హుషారుగా, చలాకీగా ఉండడం ఆయన గుణం.

"ప్రేమ కబుర్లా ...! స్నేహితురాలివి కదా! నీతో చెప్పుకోవడంలో తప్పేం లేదు! నాకూ నీలాంటి ఆడ స్నేహం ఉంటే, నేను చెప్పుకోనూ?" అన్నాడాయన నవ్వుతూ.

"బాగానే ఉంది సంబడం ... ఆయన చెప్తున్నది ఇంకో ఆడమనిషిమీద, ప్రేమగురించి కాదండీ! నా మీద ప్రేమ గురించి ... ఈ మగమనిషి అప్పుడెప్పుడో నన్ను ప్రేమించాట్ట. ఇప్పుడు నన్ను ముద్దులూ, మురిపాలూ తీర్చమంటున్నాడు!" బోసి నవ్వుతో అంది రుక్మిణమ్మ.

"కొంచెం ఆలస్యం అయిపోయినట్టుంది కదా, కృష్ణకుమార్‌గారూ! ప్రేమకు వయసుతో లెక్కేమిటీ? అయినా మీరు ప్రేమించడానికి ఈవిడే దొరికిందా?" వెక్కిరిస్తూ అన్నాడాయన.

సర్రున చూసింది భర్తవేపు రుక్మిణమ్మ.

"ఏం... ? ఆరుగురు పిల్లల తల్లిని మీరు ప్రేమించకుండానే అయ్యానా? ఆయన నన్ను ప్రేమిస్తే, మీకెందుకు ఉడుకుమోత్తనం? ఇదిగో కృష్ణకుమార్! నువ్వు నన్ను ప్రేమించయ్యా! నే నిన్ను ప్రేమిస్తాను! అంతే!" జారుతున్న పైటచెంగుని సర్దుకుంటూ అంది రుక్మిణమ్మ.

"నాకెందుకు ఉడుకుమోత్తనం .... నాక్కూడా గర్ల్‌ఫ్రెండ్స్ ఉండేవాళ్లే .... సినిమా యాక్టర్ సావిత్రి .... ఉందా ...!" అడిగాడు విష్ణువర్ధనరావు.

"సావిత్రి లేదు, ఎప్పుడో చచ్చిపోయింది!" అన్నాడు కృష్ణకుమార్.

"ఉందా అంటే ... ఇప్పుడుందా అని కాదండీ మహానుభావా! గొప్పనటీమణి సావిత్రి ఉంది కదా! ఆవిడది మా ఊరే! ఒకే వీధి ... నాటకాలు వేసేది ... నేనూ వేసేవాడిని. నేనంటే ఎంతిష్టమో! నాక్కూడా ఇష్టమే అనుకోండి ... ఎంత సీరియస్‌గా ప్రేమించానో, నేన్నిన్ను ప్రేమిస్తున్నాను అని నేను చెప్పడం లేటయిపోయింది ... ఇంతలో మన జెమినీ గణేశన్‌ని పెళ్లి చేసేసుకుంది!" చెప్పాడతను.

"కోతలు కొయ్యకండి! ఆ సావిత్రికి మీరంటే అంతిష్టమైతే, ఆ జెమినీ గణేశన్‌నే ఎందుకు చేసుకుంటుంది? అలాగంటే, నా చిన్నప్పుడు నేనూ ప్రేమించాను రాజ్‌కపూర్‌ని. ఒకసారి మా ఊరొచ్చాడు ఏదో షూటింగ్‌కోసం. మా ఇంట్లోనే భోయనాలు. నేను మిరప్పచ్చడి వడ్డిస్తుంటే వగర్చుకుంటూ తిన్నాడు. హిందీలో ఎన్ని జోకులేశాడో ... నా కొక్క జోకూ అర్థం కాలేదనుకోండి ... అది వేరే విషయం. నన్ను బొంబాయి వచ్చేమన్నాడు. పెద్ద హీరోయిన్ని చేస్తానన్నాడు. పదహారేళ్లప్పుడు పసుపుకొమ్ములా నిగనిగలాడిపోతూ ఉండేదాన్ని ... ఆ సమయంలో మీ సంబంధం వచ్చింది ... లేకపోతే నర్గీస్ స్థానంలో నేనుండేదాన్ని. దేనికైనా పెట్టిపుట్టాలి! కందిపచ్చడి వెయ్యనా?" అంది భర్తముఖంలోకి సూటిగా చూస్తూ.

"అది కాదు, కృష్ణకుమార్‌గారూ! మా రుక్మిణమ్మను ఏం చేస్తారిప్పుడూ ... మీతోగానీ తీసుకెళ్లిపోతారా ఏంటి?" సరదాగా అన్నాడాయన.

"మీరు పర్మిషన్ ఇస్తే ..." కృష్ణకుమార్ గోడకున్న చిన్నప్పటి రుక్మిణి ఫొటోవేపు చూస్తూ అన్నాడు.

"చూడబ్బాయ్! ఆయనకేం, ఈ వయసులో నాతో ఏం పని? పర్మిషన్ ఇచ్చేసినా ఇచ్చేస్తారు.

## పోస్టల్ జోకులు

జనాభా లెక్కల సేకరణకు వచ్చినవ్యక్తి అంటున్నాడు... "ఇల్లో ఎంతమంది అంటే ఏదో భాషలో మాటాడుతారేంటి, బాబూ?"

"ఎన్నిసార్లు చెప్పాలయ్యా...నాకు ముగ్గురు రిజిస్టర్డ్ పోస్టులు, ఇద్దరు బేరింగ్ కవర్లు..." విసుక్కున్నాడు పోస్టల్ పనిచేసే రామారావు.

-ఆర్.వి. రాఘవరావు, కనిగిరి

అయినా నీతో వచ్చేస్తానేంటి?" వెండి నేతి గిన్నెతో వంట గదిలో కెళ్లిందావిడ.

ఇద్దరూ వంట గదిలోకెళ్తున్న రుక్మిణమ్మవేపు ఒక్కసారే చూసి, పెద్దగా నవ్వుకున్నారు.

రాత్రి రెండు గంటల వరకూ ముగ్గురూ డాబా మెట్లమీద కూర్చుని చాలా విషయాలు ముచ్చటించుకున్నారు. అమెరికాలో ఉంటున్న పెద్ద కొడుకు, కోడలు, మనవళ్ల గురించి, లండన్‌లో ఉంటున్న పెద్దకూతురు, అల్లుడు గురించి గర్వంగా చెప్పింది రుక్మిణమ్మ. జపాన్‌లోనూ, సింగపూర్‌లోనూ ఉంటున్న మిగతా కొడుకు, కూతుళ్ల గురించి, మనవల తెలివితేటల గురించి సోదాహరణంగా చెప్పాడు విష్ణువర్ధనరావు.

"రేపు వెళ్లిపోతాను!" నిద్రపోయే ముందు చెప్పాడు కృష్ణకుమార్.

"రెండ్రోజులుండి వెళ్లండి!" అన్నాడు విష్ణువర్ధనరావు.

మర్నాడు మధ్యాహ్నం రైల్వే స్టేషనుకు బయలుదేరేముందు "ఉండొచ్చు కదా ... పోనీ మళ్లెప్పుడొస్తావ్?" అని అడిగింది రుక్మిణమ్మ. జవాబు చెప్పలేదు కృష్ణకుమార్.

మధ్యాహ్నం మూడు గంటలకు విజయనగరం రైల్వే స్టేషన్లో, హైదరాబాద్ వెళ్లే విశాఖ ఎక్స్‌ప్రెస్ మరికొన్ని నిమిషాలకు బయలుదేరడానికి సిద్ధంగా ఉంది.

తనతో ఢిల్లీ నుంచి తెచ్చిన బెనారస్ జరీ చీరను, పసుపూ కుంకమలతోపాటు రుక్మిణమ్మ చేతిలో పెట్టాడు కృష్ణకుమార్. రుక్మిణమ్మ కనురెప్పలమాటున కనిపించని తడి.

ఆ తడిని గమనించాడు విష్ణువర్ధనరావు.

"మీ శోభనం ఏర్పాట్లు ఈసారి నేనే చేస్తాను!" ఆమె మూడ్‌ని మార్చడానికి అన్నాడాయన.

"మా శోభనం ఏర్పాట్లా?" ఆశ్చర్యంగా అడిగాడు కృష్ణకుమార్. భర్తవేపే వింతగా చూస్తోంది రుక్మిణమ్మ.

"ఈ జన్మలో కాదండీ ... వచ్చే జన్మలో! అంతవరకూ మీరిద్దరూ వెయిట్ చేయాల్సిందే, తప్పదు మరి!" రుక్మిణమ్మవేపు చూసి హాయి హాయిగా నవ్వుతూ అన్నాడు విష్ణువర్ధనరావు.

సరిగ్గా ఆ సమయంలోనే -

అకస్మాత్తుగా రుక్మిణమ్మకు ఏదో జ్ఞాపకానికొచ్చింది.

సూట్‌కేసు తీసుకుని ముందుకడుగేశాడు కృష్ణకుమార్.

తపాలాబిళ్లల కథలు

# అతి ఖరీదైన స్టాంప్

తపాలాబిళ్లలన్నీ...ఏదైనా చారిత్రాత్మక సంఘటనో, ఉన్నతమైన మనిషినో, జంతువులనో ... ఇలా వాటి గౌరవార్థం వెలువరిస్తుంటారు. అయితే ప్రపంచ తపాలా బిళ్లల చరిత్రలో తొలిసారిగా 1967లో గుయానా పోస్టల్ శాఖ ఓ కమెమ్మోరేటివ్ స్టాంప్‌ని ప్రచురించింది - ఇంకో తపాలా బిళ్ల గౌరవార్థం! అది బ్రిటిష్ గుయానా ప్రచురించిన ఒక సెంట్ విలువగల తపాలాబిళ్ల.

ప్రపంచంలోని అత్యంత అరుదైన స్టాంప్ బ్రిటిష్ క్రౌన్ కాలనీ అయిన గుయానా 1856లో ప్రచురించిన ఒక సెంట్ నలుపు, మెజెంటా రంగుల తపాలా బిళ్ల. పయనించే ఓడబొమ్మ గల ఈ స్టాంప్ చాలా ముతకపద్ధతిలో తయారుచేశారు. ఆ దేశపు అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ ఇ.డి. రైట్ ఇనిషియల్స్, లాటిన్ మోటో 'వి గివ్ అండ్ సీక్ ఇన్ రిటర్న్' కూడా ఆ తపాలాబిళ్లమీద చోటు చేసుకుంది. ఉత్తరంమీద ఈ మెసేజ్‌గల స్టాంప్‌వల్ల త్వరగా జవాబులు వస్తాయని ఆ మోటోని వాడారు.




ఈ తపాలాబిళ్లకున్న చరిత్ర, ఆసక్తి మరి దేనికీ లేదు. 1872లో గుయానాలో నివసించే వెర్నర్ వాన్ అనే విద్యార్థికి తన ఇంటి అటకమీద ఈ స్టాంప్ లభించింది - కొన్ని ఇతర స్టాంపుల మధ్య. ఆ కుర్రాడు స్టాంప్ కలెక్టర్ అయినా చూడటానికి ముతకగా ఉన్న అది నచ్చక ఒకటిన్నర డాలర్లకి తన మిత్రుడొకడికి అమ్మేశాడు.

కొన్నేళ్ల తర్వాత ఆ మిత్రుడు బ్రిటన్...లివర్‌పూల్‌లోని ఓ స్టాంప్స్ డీలర్‌కి దీంతోపాటు మిగిలిన స్టాంపులన్నీ కలిపి 500 డాలర్లకి అమ్మేశాడు. వాటిని కొన్న థామస్ రిడ్‌పాత్‌కి ఈ ఒన్ సెంట్ స్టాంప్ అసాధారణమైనదిగా తోచింది. ఫ్రాన్స్‌లో నివసించే ఆస్ట్రియన్ తపాలాబిళ్లల సేకరణదారుడు కౌంట్ ఫిలిప్పి ఒన్ ఫెర్రారెకి అతను ఎక్కువలాభానికి ఈ తపాలాబిళ్లను అమ్మేశాడు.

ఆ అరుదైన తపాలా స్టాంప్.....ఆ విధంగా నాలుగవ స్వంతదారుడైన ఫెర్రారె దగ్గర ఇది 1917దాకా - దాదాపు 40 ఏళ్లపాటు ఉంది. తన మరణానంతరం వీటన్నిటినీ బెర్లిన్ పోస్టల్ మ్యూజియమ్‌కి చెందేలా విల్లు రాశాడు ఫెర్రారె. అయితే ఫెర్రారె మరణానంతరం ఫ్రెంచ్ ప్రభుత్వం ఆ తపాలా బిళ్లలను తమ వశం చేసుకుంది - ఫెర్రారె చట్టరీత్యా వచ్చిన వలసదారుడు కాదన్న నెపంతో.

1923లో ఫెర్రారె స్టాంపులన్నీ ఫ్రెంచ్ ప్రభుత్వం ఆక్షన్ వేసింది. అప్పటికే ఈ తపాలాబిళ్ల అతి అరుదైన స్టాంప్‌గా గుర్తింపు పొందింది. దాన్ని అమెరికన్ అయిన ఆర్థర్ హిండ్ 32,500 డాలర్లకు కొన్నాడు.

1940లో హిండ్ మరణానంతరం మరోసారి ఈ అరుదైన స్టాంప్ ఆక్షన్‌కి వెళ్లింది. ఈసారి అది 42,000 డాలర్లకి అమ్ముడయింది. అయితే దాన్ని కొన్న వ్యక్తిమాత్రం తన పేరు బయటకు రాకుండా జాగ్రత్తపడ్డాడు. మరో 30 ఏళ్లదాకా ఆ స్టాంపు ఏమైందో ఎవరికీ తెలియదు. ఒక్కసారి మాత్రం ఆ స్టాంప్‌ని ఫొటో తీసుకోడానికి అతను ఓ పత్రికకు అనుమతించాడు.

1970లో ఆ గుప్త స్వంతదారుడు తన స్టాంపులన్నీ ఆక్షన్ చేసినప్పుడు అతని పేరు ప్రపంచానికి తెలిసింది. అతను ఆస్ట్రేలియన్ వ్యాపారవేత్త అయిన ఫ్రెడరిక్ స్మాల్. ఫ్లోరిడాలో జీవించే ఇతని భార్యకికూడా ఆ అరుదైన స్టాంప్ తన భర్త దగ్గరుందని తెలియదు!

అతని స్టాంప్స్ కలెక్షన్ మొత్తం 6,00,000 డాలర్లకి అమ్ముడయినాయి. అందులో ఈ ఒక్క బ్రిటిష్ గుయానా స్టాంప్ విలువే 2,80,000 డాలర్లు! దీన్ని ఈ ధరకి మిగిలిన వాటితోపాటు కొన్నది అమెరికన్ స్టాంప్స్ డీలర్ ఇర్విన్ వైన్‌బెర్గ్. అయితే ఇర్విన్ దీన్ని తనకోసం కొనలేదు. పెన్సిల్వేనియా రాష్ట్రంలోని కొందరు స్టాంప్స్ కలెక్టర్స్ కలిసి ఏర్పాటు చేసిన సిండికేట్ కోసం కొన్నాడు. అందులో ఎవరు సభ్యులో ఇప్పటికీ రహస్యమే! ఇప్పటికీ ఈ అతి అరుదైన గుయానా స్టాంప్ ఆ సిండికేట్ ఆధీనంలోనే ఉంది.

దీని విలువ ఇప్పుడు 3,25,000 డాలర్లు. ఏళ్లు గడిచేకొద్దీ దాని విలువ పెరుగుతూనే ఉంటుంది.

వందేళ్లకి పైగా వయసుగల ఈ అనాకర్షణీయమైన, నలిగిన ఎరుపు - నలుపు కాగితాన్ని తమ స్వంతం చేసుకోవాలని కొన్ని వందలమంది తపాలాబిళ్లల సేకరణదారులు ఆత్రంగా ఉన్నా, అది అమ్మకానికి లేదు.

ఆ ఒరిజినల్ స్టాంప్‌ని కొత్త స్టాంపులో చూడవచ్చు.

ఒకప్పటి ఇంగ్లండ్ కాలనీ అయిన బ్రిటిష్ గుయానా నేడు సౌత్ అమెరికన్ రిపబ్లిక్ దేశం. ఆ దేశం స్పెల్లింగ్ కూడా మారింది. పాతది GUIANA. కొత్త స్పెల్లింగ్ GUYANA!

-డి. పద్మజ

"అవును, కృష్ణా! నా సంసారాన్ని చూశావు. మా ఆయన్ని చూశావు. మా పిల్లల ముచ్చట్లు విన్నావు. మన పాత ముచ్చట్లన్నీ చెప్పుకున్నాం. కానీ ... నీ సంసారం గురించీ, నీ భార్య గురించీ, నీ పిల్లల గురించీ, మనవళ్ల గురించీ ఏమీ చెప్పలేదేం?" ఆత్రుతగా అడిగిందామె.

ఒక్క క్షణం తడియారని ఆమె కనురెప్పలవేపు చూశాడు కృష్ణకుమార్. కంపార్ట్‌మెంట్ ఎక్కాడు. ఎక్కుతూ ఇలా అన్నాడు -

"వాళ్లెవరూ లేరు కాబట్టి ... అందువల్ల చెప్పడానికేం లేదు కాబట్టి ..."

"లేరా ... ఏం? ఎందుకు?"

లోనకెళ్లిపోయి, కిటికీ పక్కన కూర్చుని- ఆందోళనగా ప్రశ్నించిన రుక్మిణమ్మవేపు చూశాడు కృష్ణకుమార్.

కిటికీ పక్కన నుంచింది రుక్మిణమ్మ.

"మీ ఆయన చేసిన వాగ్దానం వచ్చే జన్మలో తీరుతుందా?" రంగులు వెలిసిపోయిన ఇంద్రధనుస్సులా అడిగాడు కృష్ణకుమార్.

రైలు కదులుతోంది. నెమ్మదిగా కదులుతోంది. ముందుకు కదులుతోంది.

రుక్మిణమ్మ ముందుకు అడుగేయబోయింది. అడుగేయలేకపోయింది. ఆమె కాళ్లకు, ఆమె కన్నీళ్లే అడ్డం వచ్చాయి!

■